## వైభవంగా కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలు

- గోవింద నామస్మరణతో మార్మోగిన కాంచనగుహ
- దాసాంగాలు సమర్పించుకున్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

దేవరకద్ర రూరల్,(చిన్నచింతకుంట) నవంబర్ 23: చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామ సమీపంలో సప్త గిరులపై కాంచన గుహలో కొలువు దీరిన కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం ఉదయం అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిరి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో సప్తగిరులు గోవింద నామస్మరణతో మార్మోగింది. భక్తులు కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పించగా కొందరు గండజ్యోతితో కొండకు చేరుకుని దాసాంగాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి పాదులకు దర్శించుకుని తలపై తాకించుకుని తన్మయత్వం చెందారు. జాతర మైదానంలో ఏర్పాటు చేసిన ఆటవస్తువులు, మిఠాయి తదితర దుకాణాలు సందర్శకులతో కిటకిటలాడాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

## పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే ఆల సతీమణి మంజుల
- సీసీకుంటలో ఇంటింటి ప్రచారం



చిన్నచింతకుంటలో ప్రచారం చేస్తున్న ఆల మంజుల

దేవరకద్ర , నవంబర్ 23: ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల కోరారు. గురువారం ఆమె చిన్నచింతకుంట మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ తిరిగి ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని సంక్షేమపథకాలు తెలంగాణలో అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. కేవలం తొమ్మిదినరేండ్లలో రాష్ట్రం ఏంతో అభివృద్ధి చెందిందని, అలాగే దేవరకద్ర నియో జక వర్గంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు చూసి కారుగుర్తుకు ఓటేసి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామానికి ఎప్పుడూ రాని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్ల కోసం వస్తున్నారని వారికి ఓటు ద్వారానే తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వరీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక

మదనాపురం, నవంబర్ 23 : ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశర్‌రెడ్డి మండలానికి వస్తునట్లు బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కొన్నూరు, కొన్నూరు తండా, దుప్పల్లి, కొత్తపల్లిలో ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## మద్యం పట్టివేత

నారాయణపేట టౌన్, నవంబర్ 23: నారాయణపేట నుంచి దామరగిద్ద వెళ్లే రహదారిలో గురువారం వాహనాల తనిఖీల్లో 43.2 లీటర్ల మద్యం పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ కవిత తెలిపారు. ఎన్నికల్లో భాగంగా ఎక్సైజ్ అధికారులు వాహనాల తనిఖీలు చేపట్టగా బైక్‌పై తరలిస్తున్న 17.28 లీటర్లు, ఆటోలో తరలిస్తున్న 25.92 లీటర్ల లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. బైక్, ఆటోను సీజ్ చేసి దామరగిద్ద మండలం సజ్జనాపూర్ గ్రామానికి చెందిన అశోక్, లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన అశోక్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సై సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి వలసలు

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు సరోజ్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు



మూసాపేట మండలంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల

భూత్పూర్, నవంబర్23: అభివృద్ధిని చూసే వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు వస్తున్నారని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో ఇప్పలపల్లి గ్రామానికి చెందిన దాదాపు 40మంది, తాటిపర్తికి చెందిన 30మంది కాంగ్రెస్ కార్యకర్తలు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్‌రెడ్డి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తల వలసలు పెరిగాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా అభివృద్ధి కోసం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును మంజూరు చేస్తే కాంగ్రెస్, బీజేపీ నాయకులు కోర్టులో కేసులు వేశారని, మన జిల్లా అభివృద్ధికి మన జిల్లావాసులే అడ్డుకట్ట వేయడం దారుణ మన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఎంతో ఉపయోగ పడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రైతు బీమా, రైతుబంధు, కల్యాణలక్ష్మి, మిషన్‌భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు, 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేసి పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు, మాజీ మంత్రి పీ.చంద్రశేఖర్, నర్సింహాగౌడ్, ముడా డైరెక్టర్లు చంద్రశే ఖర్‌గౌడ్, సాయిలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆలోచించి ఓటెయ్యాలి

మూసాపేట, నవంబర్ 23 : మీరు వేసే ఓటు మన తల రాతతో పాటు, రాష్ట్ర భవిషత్‌ను నిర్ణయిస్తుంది. కావున మంచేదో, చెడెదో ఆలోచించి ఓటేయాలని ఎమ్మెలే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. గురువారం మూసాపేట మండలం నిజాలాపూర్, వేముల, తిమ్మాపూర్, పోల్కంపల్లి తదితర గ్రామాల్లో ఆయన ప్రచారం చేశా రు. ఈ సందరర్భంగా మాట్లాడుతూ ఇన్నాళ్లు సబ్బం డవర్గాల అభ్యున్నతికకే పనిచేశానని, అందుకు నిదర్శనం మీ గ్రామాల్లో చేసిన అభివృద్ధి మీ కళ్లకే కని పిస్తుందన్నారు. సాగునీరు తేవడంతో పాటు విద్యా , వైద్య పరంగా అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభి వృద్ధి చేశానన్నారు. ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి మంచి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు మరోసారి పట్టం కట్టాలని కోరారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో నా యకులు కోరిన అభివృద్ధి పనులను గెలిచిన వెంటనే పూర్తి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస జిల్లా నాయకులు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, గట్టు చిన్నతిమ్మప్ప, జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, టీఆర్ ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మినర్సింహయాదవ్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు , యువకులు, రైతులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## ఎమ్మెల్యే ఆలను భారీ మెజార్టీతో గెలిపించాలి

### బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

దేవరకద్ర, నవంబర్ 23: మండల కేంద్రంలో ఎంపీపీ రమాదేవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో, మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమపథకాలు, బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోపై గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే గ్రామాల్లో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివారించారు. . కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ముడా డైరెక్టర్ కర్ణంరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయా వెంకటేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాలరాజు, మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ నాయకులు ఉప్పరి సత్యం సాగర్, శివానంద్, కుర్వ రాము, రాధ కృష్ణ, యుగేందర్‌రెడ్డి, చాల్మారెడ్డి, సయ్యద్ జక్కి, బైండ్ల రాములు, బాలరాజు, శాలి ఆంజనేయులు. కుర్వ ఆశన్న,బద్రీ,చంటి తదితరులు పాల్గొన్నారు.

### కౌకుంట్లలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల),నవంబర్ 23: కౌకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాల్లో గురువారం బీఆర్స్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దేవరకద్ర నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి , బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఎర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

### కొత్తకోట మండలంలో..

కొత్తకోట, నవంబర్ 23: పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నా యకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. అమడబాకుల గ్రామంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ఆలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంతమౌనిక, వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, కౌన్సిలర్లు సంధ్య, పద్మ, రాములుయాదవ్, కొండారెడ్డి, తిరుపతయ్య, ఖాజమైనుద్దీన్, రామ్మోహన్‌రెడ్డి, నాగన్నసాగర్, బాబురెడ్డి, ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

### అడ్డాకుల మండలంలో..

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 23 : అడ్డాకుల మండలంలోని రామ చంద్రాపూర్‌లో గురువారం జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి సతీమణి నల్లమద్ది విజయలక్ష్మి స్థానిక మహిళలు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి పదేండ్లుగా దేవరకద్ర నియోజకవర్గ ప్రజల బాగు కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దేవరకద్రలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్‌నాయ కులు



కొత్తకోటలో..



అడ్డాకుల మండలంలో ప్రచారం చేస్తున్న మహిళా నాయకులు